మహారాష్ట్ర రాజ్య మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత శిక్షణ మండలి, పుణె

# కృత్య పుస్తకము

**10 వ తరగతి**

## తెలుగు ద్వితీయ/తృతీయ భాష



# 1. కృత్యపత్రిక – వివరణ

'కృత్యం' అనగా క్రియ, ప్రక్రియ, మానసిక ప్రక్రియ మున్నగు అర్థములు గలవు 'ఆంగ్లంలో' కృత్యాన్ని 'Activity' అంటారు. "An activity means an educational procedure designed to stimulate learning by first hand experience."

'కృత్యం అనునది నైపుణ్యాలతో కూడినది. ప్రస్తుతమున్న ప్రశ్నపత్రికను 'కృత్యపత్రిక అంటారు. ఇందులోవున్న ప్రశ్నలను 'కృత్యాలు' అంటారు. ఈ కృత్యాల ద్వారా విద్యార్థి నాల్గు రకాల నైపుణ్యాలను (వినడం, చదవటం, రాయడం, మట్లాడడం) పెంపొందించుకొనును. నైపుణ్యం అనునది మానసిక ప్రక్రియ, శారీరక ప్రక్రియ కాదు.

కృత్యాలు నిజజీవితానికి సంబంధించినవై యుండును. ఇందులో విద్యార్థి సొంత అభిప్రాయానికి ప్రాముఖ్యత నివ్వబడినది. కృత్యపత్రిక చాలా ఆకర్షణీయంగా నుండుట వలన విద్యార్థి దానిని చూచుటతోడనే ఆహ్లాదాన్ని, ఆనందానుభూతిని పొంది, తక్కువ శ్రమకు లోనగును.

కృత్యాల ద్వారా విద్యార్థిలో నైపుణ్యాభివృద్ధి, ఆత్మస్థైర్యము, నిర్ణయాధికారము పెరుగును, అంతేగాక పఠన కౌశల్యం, ఆలోచనా శక్తి పెరుగును.

కృత్యాలను నేర్చుకొనుట వలన విద్యార్థి జవాబులను కంఠస్థం చేయనవసరం లేదు. కృత్యపత్రిక యందు ఎందుకు, ఏమి, ఎట్లు, ఎవరికి, ఎక్కడ, మొదలగు ప్రశ్న రూపములు తక్కువగా నుండుట వలన విద్యార్థికి పరీక్షాభయము తొలగిపోవును, తప్పిపోతానన్న భయము, 0 మార్కులు వస్తాయన్న సందేహం తొలగిపోవును:

# 2. కృత్యపత్రికలో వచ్చిన మార్పులు

1) ప్రశ్నార్థక పద్ధతికి స్వస్తి.

2) వివిధ రకాల కృత్యాలు నేర్చుకొనడం.

3) నిజ జీవితానికి దగ్గరగా లేఖన సామర్థ్యం.

4) కృత్యపత్రికను ఆకర్షణీయ పద్ధతిలో అందించడం.

5) విద్యార్థి నేర్చుకోవడానికి, ఉపాధ్యాయుడు పరీక్షించడానికి మధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించడం.

6) పఠన, లేఖన నైపుణ్యాల మీద ఎక్కువ దృష్టి పెట్టడం.

# 3. వివిధ రకాల కృత్యాలు

- ఎవరు ఎవరితో పలికిరి
- కుండలీకరణంలో పదాలను ఇచ్చి ఖాళీలను పూరించుట
- స్వీయ స్పందన/స్వీయవ్యక్తీకరణ
- జతపరచుట
- అల్లిక ఆధారంగా అంశములను వివరించుట
- తప్పు/ఒప్పులు
- వాక్యాలను సరియైన కాలక్రమంలో అమర్చి రాయుట
- సమానార్థకములు, వ్యతిరేకార్థకములు, సొంతవాక్యాలు, భాషాభాగాలు గుర్తించుట, ప్రత్యయాలకు విభక్తులు రాయడం
- ఖాళీలు పూరించుట, వాచకములను, వాక్యాంగములను గుర్తించుట
- సరైన సమాధానాన్ని గుర్తించుట మొదలగు రూపములు

## 4. ప్రశ్నపత్రికను మార్పు చేయవలసిన ఆవశ్యకత

ప్రస్తుతమున్న ప్రశ్నపత్రిక స్థానంలో 'కృత్యపత్రిక' రావడం జరుగుతున్నది.

1) ఈ పద్ధతి ద్వారా విద్యార్థి తన ఆలోచనలను స్వేచ్ఛగా ప్రకటించవచ్చును.
2) విద్యార్థి నాల్గు రకాల నైపుణ్యాలను పెంపొందించుకొనును.
3) ఈ కృత్యాలను అభ్యసించుట వలన శబ్దసంపద పెరుగును.
4) కృత్యపత్రిక అందమైన బొమ్మలు, పట్టికలు, అల్లికలు మొదలగు వాటితో కూడి యుండుట వలన, ఇది చాలా ఆకర్షణీయంగా నుండి విద్యార్థికి ఆహ్లాదాన్ని, ఆనందానుభూతిని కల్గించును.
5) ప్రశ్నలు విద్యార్థికి భయాన్ని కల్గిస్తాయి.
6) ఏమిటి, ఎప్పుడు, ఎలా, ఎందుకు, ఎక్కడ, ఎవరు అనుప్రశ్నార్థక పద్ధతికి తక్కువ పరిధి.
7) మూల్యమాపనం స్థానంలో నిర్మాణాత్మక పద్ధతి.
8) ఉత్తీర్ణులు కావడం/కాకపోవడం మొదలగు పరిస్థితులు/కారణాలు చీకాకు పరుస్తాయి.
9) విద్యార్థులను తెలియని విషయాలు తెలుసుకోవడానికి ప్రోత్సహించుట.
10) పరీక్షలు అనేవి ఉత్సాహంగా పాల్గొనెలా ఉండాలి.
11) నిజజీవితానికి దగ్గరగా పరీక్ష.
12) అధిక ప్రమాణంలో వున్న ఆలోచనా నైపుణ్యాలు.
13) సహజత్వానికి దగ్గరగా పరీక్షలు.
14) '0' మార్కుల గురించి భయాన్ని తొలగించవచ్చు.
15) ఒకరితో ఒకరు చర్చించుకొనే పద్ధతి.
16) పాఠ్యభాగ పరిచ్ఛేదాల మీద పరీక్ష.
17) విద్యార్థి కేంద్రబిందువు.
18) పరీక్షలు పరీక్షించడం కోసం కాదు.
19) అనియత పరీక్ష (Informal testing)
20) నేర్చుకోవడం, పరీక్షించడం అన్నవి సులభంగా, శ్రమ లేకుండా వుండడం.

## 5. సందేహాలను తొలగించుట

1) పాఠ్యపుస్తకం/హస్తపుస్తకంలోనున్న కృత్యాలు కాకుండా, అపఠిత గద్యములకు వివిధ వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, పిల్లల సాహిత్యానికి సంబంధించిన పుస్తకములు చదివి అందులో పిల్లల కృత్యాలకు ఉపయోగపడే ఉదాహరణలు గ్రహించి విద్యార్థి సందేహాలను వివిధ రకాల కృత్యాల ద్వారా తొలగించవచ్చును.
2) కృత్యపత్రికలో సందేహాలు వస్తే వాటిని వేర్వేరు రకాల నైపుణ్యాల ద్వారా వివిధ రకాల కృత్యాలతో తొలగించవచ్చును.
3) వివిధ రకాల అల్లికలు, స్వీయస్పందనలు మొదలగు కృత్యాల ద్వారా కూడా విద్యార్థి సందేహాలను తొలగించవచ్చును.
4) మరికొన్ని సందేహాలను లేఖన నైపుణ్యాల ద్వారా కూడా తొలగించవచ్చును.

# 6. మార్పు అనంతరం బోధన విధానం

పూర్వం ఉన్న ప్రశ్నపత్రిక స్థానంలో ఇప్పుడు 'కృత్యపత్రిక' వచ్చినది. అందువలన ఉపాధ్యాయులు వివిధ రకాల కృత్యాలను విద్యార్థులకు నేర్పి, అభ్యాసం చేయించవలసి వుంటుంది.

ఇందులో విద్యార్థి కేంద్రబిందువు. అందువలన ఉపాధ్యాయులు కేవలం సూచనలిచ్చిన వాటి సహాయంతో విద్యార్థి కృత్యపత్రికను పరిష్కరించుకొనును. ఉపాధ్యాయులు ఇందులో విద్యార్థికి పఠనాశక్తిని పెంపొందించవలయును. దానిలో వచ్చిన కృత్యాలను విద్యార్థి తన ఆలోచనా శక్తిచే సాధించుటకు ప్రయత్నించును. కృత్యాలను ఉపాధ్యాయులు గద్యపద్యములందు, అపఠిత గద్యమునందు, ఉపవాచకనందు, లేఖననైపుణ్యానందు అభ్యాసము చేయించవలసియుండును.

మొదట ఉపాధ్యాయులు ఏదైనా ఒక గద్యభాగాన్ని గ్రహించి, దానిని చదివి వినిపించవలెను. ప్రతి పరిచ్ఛేదమునకున్న స్వతంత్రప్రతిపత్తిని, ప్రాముఖ్యతను తెలియచేయవలెను. పిదప వివిధ రకాల కృత్యాలనిచ్చి, విద్యార్థులను జవాబులను తయారు చేయమని అడగవలెను. విద్యార్థులు తమ ఆలోచనాశక్తి నుపయోగించి, తొందరగా ఆకృత్యాలను సాధించుటకు ప్రయత్నించుదురు. ఇలాంటి పరిచ్ఛేదములను మరికొన్నిటిని ఇచ్చి, వాటి క్రింద కృత్యాలనిస్తే విద్యార్థులు వాటిని కూడా సాధించుటకు ప్రయత్నించుదురు. ఇలాంటి కృత్యాలన్నింటిని విద్యార్థి తన పఠనాశక్తిచే సాధించుట వలన ఈ పద్ధతి విద్యార్థికి చాలా సులభంగా, ఉత్సాహంగానుండి, ఆహ్లాదాన్ని కల్గించును. ఉపాధ్యాయులు కేవలం సలహాలు, సూచనలద్వారా విద్యార్థిని ఈ పద్ధతి ద్వారా తర్ఫీదు చేయవలెను.

# 7. నమూనా కృత్యాలు (Specimen Activities)

## గద్యభాగం

### 1. పశ్చాత్తాపం

Q. 1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యములను ఎవరు ఎవరితో పలికిరో రాయండి. (2)

(1) ''ఈ ఎడబాటు అట్టేకాలం ఉండదు.''

(2) ''ఇదేదో నీకుమాత్రమే జరిగిందని అనుకోకు''

(3) ''నిన్ను వెళ్ళమనడానికి నోరు రావడం లేదు.''

(4) ''నీవు దయదలచిన సంవత్సరం సమస్త జీవకోటి సంతోషిస్తుంది.''

గద్యము : పుటసంఖ్య 35 మొదటి పేరా మొదటిలైను ''వెళ్ళలేక, వెళ్ళలేక, మెల్లగా పైకి .... నుండి 6వ పేరా చివరి వరకు గాలి నడక వేగాన్ని కొంచెం ఎక్కువ చేస్తూ''...... వరకు

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి. (2)

(1) మెల్లగా పైకి వెడుతోన్న మబ్బును చూస్తుంటే సముద్రానికి నవ్వువచ్చింది. ( )

(2) మబ్బు దిగులుగా వుంది. ( )

(3) భూమి మీద జీవం ఉండటానికి కారణం గాలి. ( )

(4) మళ్ళీ మనం తప్పకుండా కలుసుకొంటాం అని మబ్బు సముద్రంతో అన్నది. ( )

(ఉ) కింద గుర్తించబడిన ప్రత్యయములు ఏ విభక్తులకు చెందినవో రాయండి. (2)

(1) మబ్బును చూస్తుంటే సముద్రానికి జాలేసింది.

కి = ____________________

(2) చిన్న మొక్కల్లోను నీవున్నావు

ను = ____________________

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

వర్షాలు కురవడం ఆలస్యమైతే ఏమవుతుందో మీ అభిప్రాయాన్ని రాయండి.

## 2. అత్యాశ

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. (2)

(1) ప్రపంచంలో నాకంటే ____________________ ఉండకూడదు.

(2) చంద్రయ్య ____________________ హద్దు లేకుండా పోయింది.

(3) బతికితే అలా ____________________ బతకాలి.

(4) ఆ దెబ్బకి నీరు ____________________ ఎగిసిపోయింది.

గద్యము : పుటసంఖ్య 45 మూడవ పేరా "బతికితే అలా ..... నుండి ఆరవ పేరా చివరివరకు అనగా మబ్బునైపోవాలి" అనుకున్నాడు చంద్రయ్య వరకు.

(ఇ) కింది అల్లికను వివరించండి. (2)




(ఉ) కింది పదాలకు సమానార్థకములను రాయండి: (2)

(1) ఎండ నిప్పులు చెరగుట = ____________________

(2) హాహాకారాలు చెయ్యడం = ____________________

(3) క్షీణించిపోవడం = ____________________

(4) ప్రజ్వరిల్లడం = ____________________

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

చంద్రయ్య తాను మబ్బుగా ఎందుకు మారాలనుకున్నాడో మీ సొంతమాటల్లో రాయండి.

## 3. జానపద కళలు

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి. (2)

(1) ప్రాచీన కళారూపాలలో రామాయణం ఒకటి. ( )

(2) కలాపం ముఖ్య లక్షణం ఆడిపాడి అభినయించడం. ( )

(3) ప్రార్థన చేయడంతో ప్రదర్శన పూర్తి అవుతుంది. ( )

(4) జానపద కళారూపాలలో కలాపం చాలా ప్రసిద్ధమూ, ప్రాచీనమూ అయింది. ( )

గద్యము: పుట సంఖ్య 51లో మూడవ పేరా మొదటి నుండి అనగా "మన ప్రాచీన కళారూపాలలో" నుండి పదకొండవ పేరా చివరి వరకు అనగా "ఉండడానికి కారణం" – వరకు.

(ఇ) కింది అల్లికను పూర్తి చేయండి: (2)




(ఉ) కింది వాక్యాలలో గుర్తింపబడిన ప్రత్యయములు ఏ విభక్తులకు చెందినవో రాయండి: (2)

(1) మన ప్రాచీన కళరూపాలలో తోలుబొమ్మలు ఒకటి

లో = [ ]

(2) ఈ బొమ్మలను రెండు రకాల చర్మలతో తయారు చేస్తారు.

తో = [ ]

(ఋ) స్వీయవ్యక్తీకరణ:

జానపదకళలపై మీ అభిప్రాయాన్ని రాయండి. (2)

## 4. శాస్త్రం – సాంప్రదాయం

Q. 1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన పదాలతో అర్థవంతంగా పూరించండి. (2)

(ముగ్గులు, చర్మవ్యాధులను, చద్దిమూట, ఆనందం, నాశనం)

(1) వేప రోగకారక క్రిములను ________________ చేస్తుంది.

(2) పెద్దలమాట ________________ అంటారు.

(3) వాకిళ్ళను పేడతో అలికి ________________ అందంగా వేస్తాం.

(4) పసుపులో ________________ అరికట్టే లక్షణం ఉంది.

గద్యము: పుట సంఖ్య 63, 6వ పేరా మొదటి పేరా మొదటిలైను "మన ఇళ్ళలో ఏవైన పండుగలు" నుండి పుట సంఖ్య 64, 3వ పేరా చివరివరకు అనగా "ఔషధ గుణాలు ఉన్నట్లు శాస్త్రజ్ఞులు చెప్తున్నారు." – వరకు.

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గర్తించి రాయండి. (2)

(1) ఆవు పేడ 'యాంటీబయోటిక్' అంటే రోగక్రిములను దరిచేరనిస్తుంది. ( )

(2) పూర్వం తలుపులకు వేయడానికి రంగులు లేవు ( )

(3) శుభకార్యాలు వస్తే గుమ్మాలకి మామిడి తోరణాలు కడ్తాం. ( )

(4) సౌందర్యక్రీముల్లో నూనె తప్పనిసరిగా ఉంటుంది. ( )

(ఉ) కింది పదాలకు సమానార్థకములను రాయండి: (2)

(1) అరికట్టుట = ________________ (2) రోగకారక = ________________

(3) అంతర్లీనంగా = ________________ (4) సమన్వయము = ________________

(ఋ) స్వీయవ్యక్తీకరణ : (2)

"మన సంప్రదాయంలో సైన్సు అంతర్లీనంగా వుంది" ...... దీనిపై మీ అభిప్రాయన్ని రాయండి.

## 5. కాంతిపుంజం

Q. 1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి.

(అ) కింది వాక్యాలను ఎవరు ఎవరితో పలికిరో రాయండి: (2)

(1) "సరే! నువ్వడిగినట్లే మూడణాలిస్తా"

(2) "వద్దులేమ్మా నేను కూలికిబోతా"

(3) "ఈశెకు మూడణాలిస్తే తప్ప సింతపండియిను"

(4) "నువ్వు మూడణాలియ్యమని అడగతావేందమ్మా"

గద్యము : పుట సంఖ్య 70లో, 14వ పేరా మొదటిలైను ''సాయిబు సింతపండు వన్నె జూసినాడు''..... నుండి 71లో 6వ పేరా ''బలవంతంసేసి సదివించింది''... వరకు.

(ఇ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి: (2)

(1) సావలా అంటే ________________ అర్థంచేసుకుంది.

(2) ఆరు నూరుగాని ________________ సాడుగానీ నా బిడ్డను ఇస్కూలు నిలుపేది లేదు.

(3) గంప సింతపండు ________________ తూగింది.

(4) నువు ________________ బోయిన్నాడే అనుకుంట్నే.

(ఉ) కింది పదాలు ఏ వాచకములకు చెందినవో గుర్తించి రాయండి. (2)

(1) అమ్మ = [ ]  (2) ఈశె = [ ]

(3) సాయిబు = [ ]  (4) గింజలు = [ ]

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

రామసెంద్రం తల్లి యొక్క అమాయకత్వాన్ని మీ సొంతమాటల్లో రాయండి:

## 6. మర్రిచెట్టు

Q. 1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాలను సరియైన కాలక్రమంలో అమర్చి రాయండి: (2)

(1) అతను ఈ ఉద్యోగంలోకి వచ్చినందుకు నేను చాలా సంతోషించాను.

(2) పంచాయితీ ప్రెసిడెంట్ అవడంతో అతనికి యీ చెరువు మీద, ఈ చెరువు చుట్టూ వున్న మామీదా హక్కు ఏర్పడింది.

(3) అతని అభ్యుదయ పంథాకు జోహారులు అర్పించారు.

(4) ఇటీవల నరసింహులు అనే యువకుడు మాగ్రామ పంచాయితీ ప్రెసిడెంట్ అయ్యాడు.

గద్యము : పుట సంఖ్య 76లో, 3వ పేరా మొదటిలైను ''ఇటీవల నరసింహులు'' నుండి 6వ పేరా చివరివరకు అనగా ''జోహారులు అర్పించారు'' – వరకు.

(ఇ) అడిగిన సమాచారం రాయండి. (2)

నరసింహులు చెట్లను కొట్టించి వేయాడానికి కారణాలు

(i) ________________

(ii) ________________

(iii) ________________

(iv) ________________

| | |
|---|---|
| (ఉ) కింది వాక్యాలలో గుర్తింపబడిన ప్రత్యయములు ఏ విభక్తులకు చెందినవో రాయండి: | (2) |

(1) ఆహక్కుతో చెట్లన్నీ అవసరం అన్నాడు.

తో = [ ]

(2) సర్వే చెట్లు వేయిస్తే త్వరగా అక్కరకు వస్తాయి.

కు = [ ]

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

''చెట్లను నరకడం పర్యావరణ పరిరక్షణకు ముప్పు'' దీనిపై మీ అభిప్రాయాన్ని రాయండి.

## 7. వరద

Q. 1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి.

(అ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి: (2)

(1) వరద పాఠంలో వరద వచ్చిన నది ________

(అ) గోదావరి (ఆ) నర్మద
(ఇ) తుంగభద్ర (ఈ) కృష్ణ

(2) వరద వడిలో మునిగిపోతున్నవి ________

(అ) కొమ్ములు (ఆ) కాళ్ళు
(ఇ) చెవులు (ఈ) తోకలు

(3) పిల్లలంతా ఆడుకుంటున్నది ________

(అ) తాడాట (ఆ) కారాట
(ఇ) దొంగాట (ఈ) పడవలాట

(4) ఒడ్డున నుంచున్న జనమంతా చూస్తున్న దృశ్యం ________

(అ) ఆనందకరం (ఆ) విచారకరం
(ఇ) భయానకం (ఈ) ఆశ్చర్యకరం

గద్యము : పుట సంఖ్య 88లో ''14వ లైను నుండి 28వ లైను'' వరకు ''తెలతెల వారుతుంటే'' నుండి...... పాలేళ్ళు ఏమయినారో'' – వరకు.

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) సాయానికి ఎవరైనావెళ్తే ఆవడికి తిరిగి రాలేరు. (  )

(2) స్కూలు పిల్లలు నేల మీద గీతలు గీస్తున్నారు. (  )

(3) ఈ భూమిని మింగేద్దామన్నంత ఆనందంతో పొంగుతోంది. (  )

(4) క్షణంలో ఆ కేక దూరమైంది. (  )

(ఉ) కింది పదాలకు వ్యతిరేకార్థకములు రాయండి: (2)

(1) దూరం x ________ (2) వేగం x ________

(3) భయం x ________ (4) మునిగిపోవు x ________

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

వరద బీభత్సంపై మీ అభిప్రాయం రాయండి.

## అపరిచిత గద్యము

Q. 1 (C) కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి.

(అ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. (2)

(1) గోపాల్‌హరి దేశ్‌ముఖ్‌గారి కలం పేరు ________

(2) గోపాల్‌హరి దేశ్‌ముఖ్ రచనలు చేసిన పత్రిక ________

(3) గోపాల్‌హరి దేశ్‌ముఖ్ ప్రారంభించిన ఉద్యమం పేరు ________

(4) దయానంద సరస్వతి స్థాపించిన సంస్థ పేరు ________

'ప్రభాకర్' అను వారపత్రికలో గోపాల్‌హరి దేశ్‌ముఖ్ లోకహితవాది అను కలం పేరుతో రచనలు చేసేవారు. ఆధునికవిద్య ద్వారా సమాజోద్ధరణ జరుగుతుందని ఆయన విశ్వాసం. సమాజంలోని జాతి భేదాన్ని, మత చాదస్తాన్ని ఆయన విమర్శించారు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. గ్రంథాలయోద్యమం మహారాష్ట్రమంతటా ప్రారంభించాడు. మన దేశంలో తయారైన వస్తువులనే వాడండని ప్రజలను కోరాడు. సమజంలోని మూఢనమ్మకాల, కర్మకాండలు, విగ్రహారాధనలను వ్యతిరేకించిన స్వామిదయానంద సరస్వతిగారు గొప్ప మేధావి. ఆయన బాల్యవివాహాలను, జాతి భేదాన్ని తీవ్రంగా ఖండించాడు. పురుషుల వలెనే స్త్రీలకు కూడా చదువుకొనే హక్కు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన తన భావనలు సామాన్య ప్రజలకు అందాలని 'ఆర్యసమాజం' స్థాపించాడు.

(ఇ) స్వీయస్పందన: (2)

ఒక సంఘసంస్కర్తగా దయానంద సరస్వతిపై మీ సొంత అభిప్రాయాన్ని రాయండి:

## పద్యభాగం

## 1. ద్రౌపది నివేదన

Q. 2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాలను ఎవరు ఎవరితో పలికిరో రాయండి: (2)

(1) ''కులాంగన నిట్లొనర్తురె?''

(2) ''ఇన్నిట ప్రశస్తికినెక్కిన దానెంతయున్.''

పద్యాలు : పుట 7, 8లలో 4 నుండి 6 పద్యాల వరకు.

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) పాండు భూవరునకు కూతురైతి. ( )

(2) అరయమిఁజేసి కోడలనకప్పుడు దాసిగఁ జేసె. ( )

(ఉ) కింది పదాలకు సమానార్థకములను రాయండి: (2)

(1) గారవము = ☐ (2) వంధ్యులు = ☐

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

ద్రౌపది తనను గురించి కృష్ణునితో చెప్పుకున్న విషయాలు మీ సొంతమాటల్లో వ్యక్తపరచండి.

## 2. బుద్ధిబలం

Q. 2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలకు సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి : (2)

(1) బుద్ధికి నశక్యమగు పని ________________ గానగలదె?

(అ) అర్ణవము (ఆ) ఆకాశము

(ఇ) యిద్ధాత్రిం (ఈ) అనలము

(2) ________________ ముహూర్త మాత్రంబు చింతించె.

(అ) సింహము (ఆ) శశకము

(ఇ) పులి (ఈ) ఏనుగు

పద్యాలు : పుట సంఖ్య 11లోని 1, 2, 3 పద్యాలు

(ఇ) కింది వాక్యాలను ఎవరు ఎవరితో పలికిరో రాయండి: (2)

(1) "నిత్యమొక్క మృగంబు నీకుఁ గట్టడగాగఁ
ప్రీతి నాహారంబు పెట్టగలము"

(2) "నా బుద్ధిబలంబున సింహము
నుద్ధతి యణగించి, ప్రాణయుక్తికిఁ బాయన్"

(ఉ) కింది పదాలకు వ్యతిరేకార్థకములను రాయండి: (2)

(1) ప్రీతి x ________________ (2) ఉదయము x ________________

(ఋ) స్వీయస్పందన: (2)

అడవి జంతువులు మృగేంద్రుని ప్రార్థించిన విధమును మీ సొంతమాటల్లో రాయండి.

## 3. మహాకవి

Q. 2 కింది గేయములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది గేయపాదాలను పూరించండి: (2)

(1) ఇత్తునాయని తెలుగుదల్లికి

____________________

(2) పాటపాడెడి పరభృతంబును

____________________

గేయాలు : పుట సంఖ్య 16లో 1 నుండి 4 గేయాలు.

(ఇ) కింది వాటికి ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి: (2)

(1) రంగవల్లిక ఎక్కడుంది?

____________________

(2) మేలిసరములుగా గుచ్చినవేవి?

____________________

(ఉ) కింది పదాలకు సమానార్థకములను రాయండి: (2)

(1) సరము = ________________ (2) మావి = ________________

(ఋ) స్వీయస్పందన: (2)

గురజాడ కవితను గురించి కవిభావనను మీ సొంతమాటల్లో రాయండి.

## 4. కాలుష్యపు కోటలలో...

Q. 2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి: (2)

(1) కానల కాల్చివేసి తన ________________ తానుగ వేల్చుచుండె.

(2) నాటికి నాటి కాయువును ________________ చేయుచునుంటి మానవా!

పద్యాలు : పుటసంఖ్య 20, 21లలో 5 నుండి 8 పద్యాలు.

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి. (2)

(1) పంచబూతాత్మకంబునైన జ్వాల పర్యావరణమయ్యె ధారుణముగ. ( )

(2) భీతిలు భూమాతకు ప్రశాంతి తేవలెనయ్యా! ( )

(ఉ) కింది 'క' వర్గములలోని పదాలను 'చ' వర్గము నందలి సరియైన సమానార్థకములతో జతపరచి రాయండి: (2)

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| (1) కలక | ( ______________ ) | (అ) కట్టె |
| (2) కుందుచు | ( ______________ ) | (ఆ) కాలుష్యము |
| | | (ఇ) దుఃఖించుచు |

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

'మానవుడు స్వార్థజీవి' అని కవి చెప్పిన విషయంపై మీ అభిప్రాయమును రాయండి.

## ఉపవాచకం

## 1. సావిత్రీబాయీ బాల్యం

Q. 3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది అల్లికను పూర్తి చేయండి: (2)




గద్యము : పుట సంఖ్య 93లో 2, 3 పేరాలు

(ఇ) స్వీయస్పందన: (2)

''సావిత్రీబాయిని చూసి అందరూ మురిసిపోయే వారు'' – వివరించండి.

## 2. వివాహం – దాంపత్య జీవితం

Q. 3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాలను సరైన కాలక్రమంలో అమర్చి రాయండి: (2)

(1) అందరికి చదువును అందించే దశలో వారు ముందుండేవారు.

(2) సావిత్రీబాయీ, జ్యోతిరావుఫులే వివాహం అందరికీ అపూర్వమైన అనుభూతిని మిగిల్చింది.

(3) విందు సమయంలో పేద – గొప్ప తేడాలకు తావివ్వలేదు.

(4) జ్యోతిభాఫులే సావిత్రీబాయీ మంచి మిత్రులుగా పెరిగారు.

గద్యము : పుటసంఖ్య 95లో 3, 4 పేరాలు అనగా "పూణె ప్రజలూ..... నుంచి మొదలు పెట్టారు" వరకు.

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

"జ్యోతిబా, సావిత్రీబాయిాల కలయిక యుగపరివర్తనానికి నాంది" – సమర్థించండి.

## 3. విద్యారంభం – పాఠశాల ప్రవేశం

Q. 3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది అల్లికను పూర్తి చేయండి: (2)




గద్యము : పుట సంఖ్య 97లో 1, 2 పేరాలు అనగా "స్త్రీలకు చదువు తప్పనిసరి .... నుంచి దైనందిన కార్యక్రమంగా మారింది".. వరకు

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

" స్త్రీవిద్య అనవసరం" – అన్న భావనపై మీ అభిప్రాయాన్ని వ్యక్తం చేయండి.

## 4. సమాజసేవ – ఎదుర్కొన్న కష్టాలు

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి: (2)

(1) పురుషులేకాదు, స్త్రీలు కూడా ________________ చర్యలను గర్హించేవారు.

(2) అమ్మాయిలకు చదువునేర్పడం ________________ గగ్గోలు పెట్టారు.

(3) లక్ష్యం కోసం ________________ పని చేస్తున్నటువంటి స్త్రీ.

(4) సావిత్రీబాయీ ________________ జీవితచరిత్ర చదవడం జరిగింది.

గద్యము : పుటసంఖ్య 99లో 1వ పేరా "సమాజంలోని వివక్షతలను.... నుండి 3వ పేరా 7వ లైను శాసించాడు." వరకు..

(ఇ) స్వీయస్పందన: (2)

స్త్రీవిద్య పట్ల గోవిందరావు భావనని మీ సొంతమాటల్లో రాయండి.

## 5. జ్ఞాన జ్యోతి

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాటిని జతపరచి రాయండి: (2)

| 'క' వర్గము | జవాబులు | 'చ' వర్గము |
|---|---|---|
| (1) దేశంలోని స్త్రీలు | | (అ) భావనాపటిమకు, ధైర్యానికి నిదర్శనాలు |
| (2) ఆమె లోతైన ఆలోచనలు | | (ఆ) ఆమెకెప్పుడూ రుణపడి ఉంటారు. |
| (3) మహాత్మాఫులే వెలిగించిన | | (ఇ) ఆలోచనాపరురాలైన స్త్రీ |
| (4) సావిత్రీబాయి | | (ఈ) జ్ఞానజ్యోతి సావిత్రీబాయి ఫులే |

గద్యము : పుట్యసంఖ్య 102లో మొదటి పేరా

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

సావిత్రీబాయి సేవారంగంలో సాధించిన ప్రగతి తెల్పండి.

## 6. సేవా భావం

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది అల్లికను పూర్తి చేయండి: (2)




గద్యము : పుట్యసంఖ్య 103లో 1, 2 పేరాలు

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

'సత్యశోధక సమాజ్ స్థాపన' కారణాలు మీ సొంతమాటల్లో వివరించండి.

## వ్యాకరణము

## భాషాభాగాలు

Q.4(అ) కింది వాక్యాలలో గుర్తించిన పదాలు ఏ భాషాభాగాలకు చెందినవో గమనించండి: (2)

(1) నిన్ను అరణ్యందాకా తీసుకుపోతాను.

నిన్ను → సర్వనామం

(2) సముద్రానికి మబ్బుని చూసి జాలి వేసింది.

మబ్బు → నామవాచకం

(3) ఎంచక్కా హాయిగా పట్టు పరుపుల మీద పడుకుంటాను.

హాయిగా → విశేషణం

(4) అప్పుడు భూమి మీద పచ్చదనం పరుచుకుంది.

అప్పుడు → అవ్యయం

(5) అప్పటికే అది చాలా ప్రాచీనమైందనీ అంటున్నారు.

చాలా → విశేషణం

(6) భజనలలో కాళ్ళకు గజ్జెలు కట్టి నాట్యం చేస్తారు.

చేస్తారు → క్రియ

(7) వేపచెట్టు గురించి మనకు తెలుసు.

మనకు → సర్వనామం

(8) అయితే వాళ్ళు దీన్ని సైన్సుగా చెప్పలేదు.

అయితే → అవ్యయం

(9) ఆమె మొగంలో సెప్పలేని బాధ దొబూచులాడతావుంది.

ఆమె → సర్వనామం

(10) ఆ అణా అందరి దగ్గరా సేకరించేపని రామసెంద్రునిదే

రామసెంద్రుడు → నామవాచకం

(11) ఆ క్లబ్బులో మంచి ఆటలున్నాయట

మంచి → విశేషణం

(12) ఎందుకనో ఈ కాకి నా అండన జేరింది.

కాకి → నామవాచకం

(13) పట్టణాల్లో పెద్దపెద్ద క్లబ్బులు వుంటాయని నేను విన్నాను.

పెద్దపెద్ద → విశేషణం

నేను → సర్వనామం

(14) ఎత్తయిన ఆ శిఖరానికి చుట్టుతా కొండలు

ఎత్తయిన → విశేషణం

కొండలు → నామవాచకం

(15) ఇవ్వాళ కృష్ణకి నీళ్ళ కెళ్తున్న చాలా మంది ఆడపిల్లలకి కాలిపట్టీలు లేవు.

ఇవ్వాళ → అవ్యయం

చాలా → విశేషణం

(16) కృష్ణమ్మ అమరేశ్వరుడి గుడిగోడలారిసి పారుతోంది.

అమరేశ్వరుడు → నామవాచకం

పారుతోంది → క్రియ

## వాక్యరకములు

(ఇ) కింది వాక్యాలు ఏ వాక్యరకాలకు చెందినవో గుర్తించి రాయండి: (2)

(1) అంతపెద్ద వీధి ఎవరు ఊడ్చి శుభ్రం చేస్తారు? ________________ ప్రశ్నార్థకం

(2) సాయానికి ఎవరైన వెళ్తే ఆవడికి తిరిగి రాలేరు ________________ వ్యతిరేకార్థకం

(3) కాకులకు మానవ సంపర్కం ఎక్కువగా వుంటుంది ________________ నిశ్చయార్థకం

(4) నాకు కావలసింది ఏమంత గనుక! ________________ ఆశ్చర్యార్థకం

(5) నీ పేరు రాయలేదేందిరా? ________________ ప్రశ్నార్థకం

(6) తొమ్మిది గంటలకు ఇస్కూలు మొదలయ్యేది ________________ నిశ్చయార్థకం

(7) నాకయితే ఇంతవరకు ఆ దేవత కనిపించలేదు ________________ వ్యతిరేకార్థకం

(8) బతికితే అలా యువరాజులా బతకాలి! ________________ ఆశ్చర్యార్థకం

(9) నేను ఒకరు నాటగా మొలచినదాన్ని కాదు ________________ వ్యతిరేకార్థకం

(10) వరదలో కొట్టుకొచ్చిన పాము సుబ్బయ్యని కరిచిందట! ________________ ఆశ్చర్యార్థకం

(11) వరదలకి పంటలు కొట్టుకుపోయాయి ________________ నిశ్చయార్థకం

(12) ఎంతజెప్పినా అయివోరు ఇనలేదు ________________ వ్యతిరేకార్థకం

## కాలాలు

(ఉ) కింది వాక్యాలు ఏ కాలానికి చెందినవో గుర్తించి రాయండి. (2)

(1) ఇంటింటికి వెళ్లి బియ్యం, పప్పు వసూలు చేసారు. ________________ భూతకాలం

(2) ఈ ఎడారిలో నువ్వు చేయ్యబోతున్న దేమిటి? ________________ భూతకాలం

(3) వర్షం కురవాలని జనం పాటలు పాడుతున్నారు ________________ వర్తమానకాలం

(4) నేను కనుక జమీందారునవుతే బంగారు కంచంలో భోంచేస్తాను ________________ భవిష్యత్‌కాలం.

(5) నువ్వు సూర్యుడివి అయిపోతావు ________________ భవిష్యత్‌కాలం

(6) ఎండ చండప్రచండంగా కాయసాగింది ________________ వర్తమానకాలం

(7) పూర్వకాలంలో వేపపుల్లలతో దంతధావనం చేసుకునేవారు ________________ భూతకాలం

(8) స్త్రీలు కాళ్ళకి పసుపురాసుకునే అలవాటు ఇప్పటికీ వుంది ________________ వర్తమానకాలం

(9) అయివోర్లు రామసెంద్రుని అమ్మని ఆయాగా పెట్టుకున్నారు ________________ భూతకాలం

(10) పైభాగాన్నంతా లాట్ల క్రింద కొట్టారు ________________ భూతకాలం

## సంధులు

(ఋ) కింది పదాలను విడదీసి, సంధి పేర్లను రాయండి: (2)

(1) ఇట్లనియె = ఇట్లు + అనియె ⟶ ఉకారసంధి

(2) జలాంతరము = జల + అంతరము ⟶ సవర్ణదీర్ఘ సంధి

(3) కప్పినప్పుడు = కప్పిన + అప్పుడు ⟶ అకార సంధి

(4) అద్దీపుల్ = ఆ + దీపుల్ ⟶ త్రికసంధి

(5) వారినడిగి = వారిని + అడిగి ⟶ ఇకార సంధి

(6) చిరాకెత్తి = చిరాకు + ఎత్తి ⟶ ఉకారసంధి

(7) కళోద్ధరణ = కళ + ఉద్ధరణ ⟶ గుణసంధి

(8) మామిడాకులు = మామిడి + ఆకులు ⟶ ఇకారసంధి

(9) మనిషికొక = మనిషికి + ఒక ⟶ ఇకార సంధి

(10) ఘోరాపచారం = ఘోర + అపచారాం ⟶ సవర్ణ దీర్ఘ సంధి

(11) అమరేశ్వరుడు = అమర + ఈశ్వరుడు ⟶ గుణసంధి

(12) వేపాకు = వేప + ఆకు ⟶ అకారసంధి

## సమాసాలు

(ఎ) కింది పదాలకు విగ్రహ వాక్యములు రాసి, అవి ఏ సమాసాలో రాయండి. (2)

(1) సుమోధను చిత్తము = సుమోధనుని యొక్క చిత్తము ⟶ షష్టీ తత్పురుష సమాసం

(2) క్రోధానలము = క్రోధము అనెడి అనలము ⟶ రూపక సమాసం

(3) చిరుతపాటలు = చిరుతవైన పాటలు ⟶ విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

(4) తల్లిదండ్రులు = తల్లి మరియు తండ్రి ⟶ ద్వంద్వ సమాసం

(5) నీటిచుక్క = నీటి యొక్క చుక్క ⟶ షష్టీ తత్పురుష సమాసం

(6) చెట్టుచేమలు = చెట్టు మరియు చేమ ⟶ ద్వంద్వ సమాసం

(7) దశావతారాలు = పది అను సంఖ్యగల అవతారాలు → ద్విగు సమాసం

(8) పెద్దల మాట = పెద్దల యొక్క మాట → షష్ఠీ తత్పురుష సమాసం

(9) మూడు మైళ్ళు = మూడు అను సంఖ్యగల మైళ్ళు → ద్విగు సమాసం

(10) గ్రామపెద్దలు = గ్రామమునందలి పెద్దలు → సప్తమీ తత్పురుష సమాసం

(11) పసుపు కుంకుమలు = పసుపు మరియు కుంకుమ → ద్వంద్వ సమాసం

(12) శాస్త్రవిజ్ఞానం = శాస్త్రమునందలి విజ్ఞానం → సప్తమీ తత్పురుష సమాసం

## విభాగము V : లేఖన నైపుణ్యాలు

Q.5 (అ) అనధికార మరియు అధికార మాదిరి లేఖలు:

అనధికార లేఖలు:- (5)

(1) ఆట పోటీలలో ప్రథమ బహుమతి వచ్చినదని తెల్పుచు తండ్రికి లేఖ రాయుము.

(2) వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి పొందిన మీ స్నేహితుని/స్నేహితురాలిని అభినందిస్తు లేఖ రాయుము

(3) నీ భవిష్యత్తు ప్రణాళికను వివరిస్తు సోదరి/సోదరునకు లేఖ రాయుము.

(4) నీకు నచ్చిన ప్రదేశం గురించి వివరిస్తు స్నేహితునికి/స్నేహితురాలికి లేఖ రాయుము

(5) విహారయాత్ర వెళ్ళడానికి కావలసిన డబ్బు పంపించమని కోరుతు తండ్రికి లేఖ రాయుము.

అధికార లేఖలు:- (5)

(1) ఎల్.సి. లేదా బోనఫైడ్ సర్టిఫికేట్ కావాలని కోరుతు ప్రధానోపాధ్యాయునికి లేఖ రాయుము.

(2) పాఠ్యపుస్తకాలు పంపమని కోరుతు డిపో యజమానికి లేఖ రాయుము.

(3) మీ ఇంట్లో జరిగిన దొంగతనం గురించి పోలీసు అధికారికి ఫిర్యాదు రాయుము.

(4) మీ సోదరి వివాహానికి వారం రోజులు సెలవు కోరుతు తరగతి ఉపాధ్యాయునికి/ప్రధానోపాధ్యాయునికి లేఖ రాయుము.

(5) మీ ప్రాంతంలో రోడ్లు సరిగా లేవని/వీధి లైట్ల సౌకర్యం కల్పించమని కోరుతు సంబంధిత అధికారికి లేఖ రాయుము.

(ఇ) అంశముల ఆధారంగా కథలు:- (5)

(1) కాకికి దాహం ________ కుండలో సగం నీరు ________ ఆలోచన ________ ఒక్కొక్క రాయి ________ కుండలో వేసి ________ నీరు పైకి ________ దాహం తీరుట ________ నీతి.

(2) అడవి ________ ద్రాక్ష చెట్టు ________ నక్క అటువైపుగా ________ ద్రాక్ష పళ్ళు చూసి ఎగిరింది ________ మళ్ళీ మళ్ళీ ఎగురుట ________ అందలేక పోవుట ________ పులుపు ________ వెనుదిరుగుట ________ నీతి.

(3) నక్క, కొంగ స్నేహం ________ నక్క ఇంట్లో విందు ________ పళ్ళెంలో పాయసం ________ కొంగ తినలేకపోవుట ________ కొంగ ఇంట్లో విందు ________ కూజాలో పులుసు, నక్క తినలేక పోవుట ________ నీతి.

(4) అడవిలో సింహం ________ ఎలుక ________ పొరపాటున ________ సింహం మీదికి ________ సింహం పట్టుకుంది ________ ఎలుక విడువమని ________ అవసరమైతే సాయం ________ సింహం విడిచిపెట్టింది ________ కొన్నాళ్ళకు సింహం ________ వేటగాని వల ________ ఎలుక ________ వల తాళ్ళు కొరికి ________ నీతి.

(5) కుందేలు ________ తాబేలు ________ పరుగు పందెం ________ కుందేలు ________ దారిలో నిద్ర ________ తాబేలు నెమ్మదిగా ________ గమ్యస్థానం ________ పందెం గెలుపు ________ నీతి.

మాదిరి అంశాల ఆధారంగా కథ:-

టోపీల వర్తకుడు ________ తలపై టోపి ________ అడవిలో ప్రయాణం ________ చెట్టు మీద కోతులు ________ వర్తకుడు నిద్ర ________ సంచిలో టోపీలు ________ కోతులు టోపీలు తీసుకోవడం ________ వర్తకుడు ________ నిద్రలేచుట ________ కోతుల చేతుల్లో టోపీలు ________ ఆలోచించుట ________ తన తలపై టోపి ________ నేల మీద విసిరివేయుట ________ అన్ని కోతులు ________ టోపీలు విసిరి వేయుట ________ వర్తకుడు ________ ఏరుకొని ________ తిరుగు ప్రయాణం ________ నీతి.

కథ : ఒక టోపీల వర్తకుడు టోపీలను అమ్మడానికి బయలుదేరాడు. దారిలో ఒక అడవి గుండా ప్రయాణం చేయవలసి వచ్చింది. నడిచి నడిచి అలసిపోయి ఒక చెట్టు కింద నిద్రపోయాడు. ఆ చెట్టుమీద కొన్ని కోతులు ఉన్నాయి. అవి అతని సంచిలోని టోపీలను తీసుకున్నాయి. వర్తకుడు నిద్రలేచి చూశాడు. ఆ కోతుల చేతుల్లోని టోపీలను చూసి, వాటిని ఎలా తీసుకోవాలని ఆలోచించాడు. ఆతనికి ఒక ఉపాయం తోచింది. తన తలపై ఉన్న టోపీని తీసి నేలమీద విసిరి వేశాడు. ఆ కోతులు కూడ తమ చేతుల్లోని టోపీలను విసిరి వేశాయి. అతను ఆటోపీలను ఏరుకొని తిరిగి తన ఊరికి బయలు దేరాడు.

నీతి:- ఉపాయం వుంటే ఊళ్ళేలవచ్చు.

(ఉ) అపరిచిత గద్యమును చదివి, ఐదు ప్రశ్నలు తయారు చేయుట:- (5)

అంగ్లేయుల పరిపాలనలో పాశ్చాత్య విద్యాబోధన భారత దేశంలో మొదలైంది. దేశంలో కొత్తకొత్త పోకడలు, భావాలు వచ్చాయి.

భారతీయ సమాజంలో జాతి భేదం, స్త్రీ-పురుష అసమానత్వం ఉండేవి. సతీసహగమనం, బాల్యవివాహాలు మొదలగు సాంఘిక దురాచారాల వల్ల భారతీయ సమాజ ప్రగతి అడుగంటెను. ఈ పరిస్థితిని మార్చుటకు అధునిక విద్యనభ్యసించిన భారతీయ మేధావులు మొదలుపెట్టారు. దీనినుండి సమాజోద్ధరణోద్యమం ప్రారంభమైంది.

భారతదేశ సమాజోద్ధరణ ఉద్యమానికి రాజారామ్ మోహన్‌రాయ్ అగ్రగామి. అతడు హిందు, ఇస్లాం, క్రైస్తవ మతాలను అధ్యయనం చేసాడు. సర్వమతాల సారాంశం ఒక్కటేనని ఆయన దృఢ అభిప్రాయం. బాల్యవివాహం, సతీ సహగమనం ఈ దురాచారాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడు. ఆయన కృషి వల్లే క్రీ.శ. 1829లో బ్రిటిష్ ప్రభుత్వం సతీ సహగమనాన్ని చట్టబద్ధంగా నిలిపివేసింది.

భారతదేశ విద్యావిధానంలో మార్పులు తెస్తేగాని సమాజోన్నతి జరగదని ఆయన భావించారు. ఆయన పాశ్చాత్యవిద్యను ప్రోత్సహించారు.

ఆయన తన భావాలను ప్రచారం చేయుటకు 'బహ్మ సమాజం' అను సంస్థను స్థాపించాడు. అతడు సమాజానికి మత సామరస్య సోదరభావపు సందేశాలను ఇచ్చాడు. రాజారామ్ మోహన్‌రాయ్ గారిని 'ఆధునిక భారతదేశ జనకుడు' అని అందురు.

ప్రశ్నలు:-

(1) అధునిక భారతీయ జనకుడని ఎవరిని అందురు?

(2) రాజారామ్ మోహన్‌రాయ్ గారు స్థాపించిన సంస్థ పేరేమి?

(3) రాజారామ్ మోహన్‌రాయ్ వ్యతిరేకించిన రెండు దురాచారాల పేర్లు తెలుపుము.

(4) భారతీయ సమాజంలో ఏ అంశాలలో అసమానత్వం ఉండేది?

(5) బ్రిటిష్ ప్రభుత్వం ఎప్పుడు సతీసహగమనాన్ని చట్టబద్ధంగా నిలిపివేసింది?

Q.6.

(అ) నివేదికలు (Report-writing):

అభ్యాసాలు

| |
|---|
| (1) మీ పాఠశాలలో జరుపుకున్న 'సైన్స్ ఎగ్జిబిషన్' గురించి నివేదిక రాయండి. |
| (2) మీ పాఠశాలలో జరిగిన 'మాతృభాషాదినోత్సవం' గురించి నివేదిక రాయండి. |
| (3) మీ ప్రాంతంలో జరిగిన 'జాతర' గురించి నివేదిక రాయండి. |
| (4) మీ పాఠశాలలో జరుపుకొన్న 'స్వాతంత్ర్య దినోత్సవం' గురించి నివేదిక రాయండి. |
| (5) మీ ప్రాంతంలో జరుపుకొన్న 'దహీహండీ' ఉత్సవం గురించి నివేదిక రాయండి. |

మాదిరి నివేదిక :

మీ పాఠశాలలో జరిగిన 'బాలల దినోత్సవం' గురించి దిగువ నిచ్చిన అంశాల ఆధారంగా నివేదిక రాయండి. (5)




నెహ్రుగారి పలుకులను స్మరిస్తు,

ఈ సంవత్సరం నవంబరు 14వ తేదీన ఉదయం 8 గంటలకు మా పాఠశాలలో 'బాలల దినోత్సవం' ప్రారంభించబడింది. ఆ సందర్భంగా వివిధ పోటీలను నిర్వహించారు. రకరకాల కార్యక్రమాలు జరిగాయి. వివిధ తరగతుల వారికి రంగురంగుల కాగితాలతో గులాబిపూలు తయారుచేయు పోటీ నిర్వహించబడింది. ప్రతి తరగతి నుండి తయారైన వాటిలో ఉత్తమమైనవి తరగతి ఉపాధ్యాయునికి బహూకరించారు. ప్రతి తరగతిలోను విద్యార్థులు తయారుచేసిన బొమ్మలు, గీసిన చిత్రాలు ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. సుమారుగా 11 గంటలకు అందరము వేదిక దగ్గర సమావేశమయ్యాము. పోటీలలో, వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులందరికి బహుమతి ప్రధానం జరిగింది. బాలల ధైర్యసాహసాలను తెలిపే ఒక నాటిక ప్రదర్శింపబడింది. ముఖ్య అతిథి అయిన మేయర్ రజాక్‌గారు ''నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు'' అనే అంశంతో ఔత్సాహిక ఉపన్యాసం ఇచ్చారు. చివరికి వందన సమర్పణతో సభ ముగిసింది.

(ఇ) సామెతలు (Explanation of Proverbs) : (5)

అభ్యాసాలు

(1) ''కూర్చొని ఉంటే కొండలైన కరుగుతాయి''

(2) ''దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకొమన్నట్లు''

(3) ''నవ్వు నాలుగు విధాల చేటు''

(4) ''దురాశ దుఃఖానికి చేటు''

(5) ''ఐకమత్యమే మహాబలం''

(6) ''ఆరోగ్యమే మహాబలం''

(7) ''నిదానమే ప్రధానం''

(8) ''విద్యలేనివాడు వింతపశువు''

(9) ''మొక్కై వంగనిది మ్రానై వంగునా''

(10) ''పిట్ట కొంచెం కూత ఘనం''

మాదిరి సామెత :
''కృషితో నాస్తి దుర్భిక్షం'' (కష్టేఫలి)

సామెత అర్థం :– కష్టపడి పని చేసినట్లైతే ఫలితాన్ని తప్పకుండా సాధింపగలుగుదుము అన్న సత్యాన్ని ఈ సామెత తెలియజేస్తుంది.

ఉదా:–

ఒక రైతుకు నలుగురు కూమారులు. వారు పొలం పనులు చేయక సోమరులుగా వుంటూ ధనాన్ని వ్యర్థం చేస్తూ వుండడం రైతు గమనించెను. ఒకనాడు నలుగురు కూమారులను పిలిచి మన పొలంలో పూర్వులు లంకెబిందెలను దాచి ఉంచారని, అవి ఎచట దాచినది తెలయుటలేదని పలికెను. కూమారులందరు కలిసి పొలము దున్నిరి. తండ్రి వారితో ఈ పొలమందు విత్తనములు చల్లి సాగు చేయమని చెప్పెను. పొలమును అట్లే వదలివేయుట ఎందుకని వారు పొలమును సాగు చేసిరి. ఆ సంవత్సరము అత్యధిక దిగుబడి వచ్చెను. కుమారులను చూచి తండ్రి మన పొలమందు బంగారం పండినదని పలికెను. దీనినిబట్టి కష్టపడినచో శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుందని చెప్పవచ్చును.

(ఉ) అంశాల ఆధారంగా వ్యాసములు (Essay-writing based on points) (5)

మాదిరి వ్యాసములు :

(1) దీపావళి పండుగ:




(2) కాలుష్యం:



(3) గ్రంథాలయాలు:




(4) చెట్టు ఆత్మకథ :




(5) యోగాసనాలు:




(6) నీకు నచ్చిన జాతర :



(ఋ) సంక్షిప్తీకరణ (Precis-writing) : (5)

కింది గద్యమును చదివి, దాని సారాంశమును మూడవవంతునకు కుదించి రాయండి. (మాదిరి)

ప్రపంచమంతా విభ్రాంతి చెంది విలపించిన దుర్ఘటన 2003 ఫిబ్రవరి 1న జరిగింది. ఆమెరికా అంతరిక్ష కేంద్రం 'నాసా' నుండి పంపిన 'కొలంబియా' అంతరిక్షంలో పరిశోధనలు పూర్తి చేసుకొని భూమి మీదకు తిరుగు ప్రయాణం ప్రారంభించింది. 16 రోజులలో ఎనభై రకాల శాస్త్రీయ పరిశోధనలు పూర్తి చేసుకొని ఆనందోత్సాహాలతో తిరిగి వస్తున్నారు అంతరిక్షనౌకా యాత్రికులు. కొద్ది నిమిషాలలో అంతరిక్షనౌక భూమి మీద దిగుతుంది. ఇంతలోనే పెద్ద విస్ఫోటం. 'కొలంబియా' ముక్కలు ముక్కలయి ఏడుగురు అంతరిక్ష యాత్రికుల ప్రాణాలు అనంతంలో విలీన మయ్యాయి. వారిలో ఒక భారతీయ మహిళా శాస్త్రజ్ఞురాలు కూడా ఉంది. ఆమె డాక్టరు కల్పనా చావ్లా.

ఢిల్లీకి దగ్గరలోని కర్నాల్ గ్రామంలో 1961 జులై 1న బనారసీ, సంయోగితలకు కల్పన జన్మించింది. తన ప్రాథమిక విద్యను ఆ గ్రామంలోనే పూర్తి చేసింది. ఆకాశంలో విహరించాలని ఆమె కలలు కంటూండేది. పర్యావరణంపై చిత్రం వేయమని ఉపాధ్యాయుడడిగి నపుడు, మిగతా అందరు జంతువులు, ఇళ్ళు, చెట్లు, బొమ్మలు వేస్తే ఆమె ఆకాశం, ఎగిరే విమానాలు బొమ్మలు గీసింది. ఆ చిత్రం ఆమె కలలకు ప్రతీక. కల్పన బాల్యం నుండే సాహసవంతురాలు. ఇంట్లో బొమ్మలాట లాడటం కన్న, స్నేహితులతో సైకిళ్ళపై గ్రామంలో తిరుగుతూ ఉండడానికి ఇష్టపడేది. ఆటలతోపాటు చదువుపై కూడ శ్రద్ధ చూపించేది. కరాటే, భరతనాట్యం కూడ నేర్చుకుంది.

జవాబు:– (2/3వ వంతునకు సారాంశమును కుదించి రాయుట):–

ప్రపంచమంతా విభ్రాంతి చెందిన ఘటన 2003 ఫిబ్రవరి 1న జరిగింది. ఆ రోజు అంతరిక్షనౌక 'కొలంబియా' అంతరిక్షంలో తన పరిశోధనలను పూర్తి చేసుకొని తిరిగి వస్తుండగా, భూమి అతి దగ్గరలో ఉండగా దుర్ఘటన జరిగి ముక్కలయ్యింది. దానిలో డా॥ కల్పనా చావ్లాతో పాటు ఏడుగురు శాస్త్రజ్ఞులు మరణించారు. కల్పనా చావ్లా ఢిల్లీకి దగ్గరలోని కర్నాల్ గ్రామంలో 1961 జులై 1న బనారసీ, సంయోగిత దంపతులకు జన్మించింది. చిన్నప్పటినుండే ఆకాశంలో విహరించాలని ఆమె కలలు కంటూవుండేది. ఆమె కరాటే భరతనాట్యం కూడ నేర్చుకుంది.

(ఎ) అంశాల ఆధారంగా ఉపన్యాసములు (Speeches based on points): (5)

అభ్యాసాలు:

(1) బాలల దినోత్సవం సందర్భంగా ''నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు'' అనే విషయాన్ని సమర్థిస్తూ ఉపన్యసించండి.

(2) పర్యావరణం దినోత్సవం పురస్కరించుకొని ''పులులను రక్షించండి'' అనే నినాదమును సమర్థిస్తూ ఉపన్యసించండి.

(3) ఏదేని ఒక పర్యాటక ప్రదేశం (ఎలిఫెంటాగుహలు)లో నీవు మార్గదర్శి (గైడ్) అయితే యాత్రికులకు (టూరిస్టులకు) ఇచ్చే సూచనలు:

నమస్కారం అని .................... నీ పేరుతో ప్రారంభించండి.

(4) 'నిరుద్యోగం'– అనే సాంఘిక విషయాన్ని గురించి ప్రసంగించండి.

(5) ''మహాత్మా గాంధీని ఈరోజు కలిస్తే ''అనే విషయంపై ఉపన్యసించండి.

మాదిరి ఉపన్యాసం:

పదవి తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో ప్రసంగించండి.

ప్రియమైన స్నేహితులారా!

కొన్ని రోజుల తర్వాత ఈ పాఠశాలను వదలి మీరు వెళ్ళిపోతారు. కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ మీరు నేర్చుకున్న విలువలు, సంపాదించిన జ్ఞానం, ఆ తర్వాత కూడ మీకు జీవితంలో ఎంతో ఉపయోగపడతాయి. అయితే ఎన్ని ఇబ్బందులు వచ్చినా, నీతి, నిజాయితి మొదలగు సుగుణాలను కలిగి, మంచి వ్యక్తులుగా సమాజంలో పేరు తెచ్చుకోండి.

ఈరోజు పాఠశాలను వదలి వెళుతున్న దుఃఖం మీకు కలుగుతూ ఉండవచ్చు. మీరు భౌతికంగా ఈ పరిసరాలకు దూరంగా వెళుతున్నారు కానీ మీ హృదయంలో స్కూలుకు, ఉపాధ్యాయులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పడి వుంది. కాబట్టి మీరు మానసికంగా మా అందరికి దగ్గరగానే ఉంటారు.

జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం అన్ని వేళలా మీకు ఉపయోగపడుతుంది. ఈ పాఠశాలను వదలి వెళుతున్నందుకు విచారించక, ఇటువంటి పాఠశాలలో మీ విద్యాభ్యాసం జరిగినందుకు గర్వించండి.

రాబోయే బోర్డు పరీక్షల్లో బాగా చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణులై, పాఠశాల పేరు నిలబెట్టండి. కేవలం రాబోయే పరీక్షలకేకాక జీవితంలో మీరు వేయబోయే ప్రతిఅడుగు, చేయబోయే ప్రతిపని శుభప్రదం కావాలని కోరుకుంటున్నాను.

# Blueprint Format: TELUGU Std. X (2nd/3rd Language) (22)

| Q. No. | Comprehension (10) | | | Knowledge (10) | | | Skills (30) | | | Application (30) | | | Total (80) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA |
| 1. (A) (అ) | – | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – |
| (ఇ) | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఉ) | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – |
| (ఋ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 |
| (B) (అ) | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఇ) | – | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – |
| (ఉ) | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – | – |
| (ఋ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 |
| (C) (అ) | – | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – |
| (ఇ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 |
| 2. (A) (అ) | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఇ) | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఉ) | – | – | – | – | | – | 02 | – | – | – | – | – | 02 | – | – |
| (ఋ) | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 |
| (B) (అ) | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఇ) | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఉ) | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – |
| (ఋ) | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 |

| Q. No. | | Comprehension (10) | | | Knowledge (10) | | | Skills (30) | | | Application (30) | | | Total (80) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA |
| 3. | (అ) | – | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – |
| | (ఇ) | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 |
| 4. | (అ) | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – | – |
| | (ఇ) | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – | – |
| | (ఉ) | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – |
| | (ఋ) | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – |
| | (ఎ) | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – |
| 5. | (అ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 03 | – | – | 05 |
| | (ఇ) | – | – | – | – | – | – | – | – | 03 | – | – | 02 | – | – | 05 |
| | (ఉ) | – | – | – | – | – | – | – | – | 03 | – | – | 02 | – | – | 05 |
| 6. | (అ) | – | – | – | – | – | – | – | – | 03 | – | – | 02 | – | – | 05 |
| | (ఇ) | – | – | – | – | – | – | – | – | 03 | – | – | 02 | – | – | 05 |
| | (ఉ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 03 | – | – | 05 |
| Total | | 06 | 04 | – | 06 | 04 | – | 06 | 02 | 22 | 02 | 08 | 20 | 20 | 18 | 42 |

VSA -Very Short Answer; SA - Short Answer; LA - Long Answer

# తెలుగు (22) (ద్వితీయ/తృతీయ భాష)
# TELUGU (22) (SECOND/THIRD LANGUAGE)
## 10వ తరగతి (Std. X)
## నమూనా ఉత్తర పత్రిక & మార్కింగ్ స్కీమ్
## (Model Answer Sheet & Scheme of marking)

**Time : 3 Hours** **Max. Marks : 80**

### విభాగము I : గద్యభాగము

Q.1 (A) (అ) సరియైన సమాధానాన్ని గుర్తించి రాయవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) దేవత (2) భవంతిని చూసి ఆశ్చర్య పోవడం

(3) వాళ్ళింటికి (4) తట్టుకోలేననిపించింది.

(ఇ) ఇచ్చిన వాక్యాల తప్పొప్పులను గుర్తించవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) తప్పు (2) ఒప్పు

(3) తప్పు (4) ఒప్పు

(ఉ) ఇచ్చిన వాక్యములో గీతలు గీయబడిన పదాలు ఏ వాక్యాంగములకు చెందినవో రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

వెళ్ళాడు → క్రియ

చంద్రయ్య → కర్త

(ఋ) చంద్రయ్యలో కల్గిన అత్యాశపై విద్యార్థి తన అభిప్రాయాన్ని రాయవలెను. (8-10 వాక్యములు) 1 x 2 = 2 మార్కులు

(B) (అ) గ్రహణాలు చూడకూడదనుటకు ఏవైనా నాలుగు కారణాలు రాయవలెను. 4 x ½ = 2 మార్కులు

(i) గ్రహణ సమయంలో అతి నీలలోహితకిరణాలు వెలువడతాయి.

(ii) ఆకిరణాల వల్ల వాతావరణంలో మార్పులు వస్తాయి.

(iii) కొందరికి అవి హాని కలిగిస్తాయి.

(iv) గ్రహణ సమయంలో వెలువడే కిరణాలకు ఉన్నతీవ్రతవల్ల కంటికి హాని కలుగుతుంది.

(ఇ) ఇచ్చిన ఖాళీలను సరియైన పదాలతో పూరించవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) గంధకాన్ని (2) ప్రాణవాయువు

(3) అతినీలలోహిత (4) శాస్త్రవేత్తలు

(ఉ) ఇచ్చిన పదాలను వాటి సమానార్థకములతో జతపరచవలెను 4 x ½ = 2 మార్కులు

(1) సమన్వయం → పొందు

(2) అంతర్లీనంగా → లోపల

(3) హాని → కీడు

(4) ముప్పు → ఆపద

(ఋ) పర్యావరణ పరిరక్షణకు చెట్లను పెంచడంపై విద్యార్థి తన అభిప్రాయాన్ని రాయవలెను. (8-10 వాక్యములు)

1 x 2 = 2 మార్కులు

(C) (అ) ఖాళీలను కుండలీకరణములో ఇచ్చిన సరియైన పదాలతో పూరించవలెను. 4 x ½ = 2 మార్కులు

(i) గానాబజానా (ii) పాటలు

(iii) క్షమార్పణ (iv) సుగుణం

(ఇ) నచ్చిన ఉపాధ్యాయుని గురించి విద్యార్థి సొంతమాటలలో రాయవలెను. (6-8 వాక్యములు) 1 x 2 = 2 మార్కులు

## విభాగము II : పద్యభాగము

Q.2 (A) (అ) ఖాళీలను కుండలీకరణంలోని సరియైన పదాలతో పూరించవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) వలచి (2) సుయోధను

(ఇ) ద్రౌపది అన్న మాటలు రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) సుయోధనుడు : దుర్యోధనుని మనస్సులో సంకోచం ఏ మాత్రం లేదు.
అతనికి దురభిమానం ఎక్కువ

(2) పాండవులు : అక్కడ యుద్ధం జరిగే పరిస్థితులు ఏర్పడితే పాండవులు అంగీకరిస్తారో
లేక అడవికి వెళ్తారో.

(ఉ) ఇచ్చిన పదాలకు వ్యతిరేకార్థకములను రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(1) అభిమానము (2) గెలుపు

(ఋ) సంధిపట్ల ద్రౌపదికున్న అభిప్రాయాన్ని విద్యార్థి తన సొంత మాటల్లో రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(B) (అ) ఇచ్చిన ఖాళీలను సరియైన పదాలతో పూరించవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) నమూల్యము (2) ధరణి

(ఇ) ఇచ్చిన వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) తప్పు (2) ఒప్పు

(3) తప్పు (4) ఒప్పు

(ఉ) ఇచ్చిన పదాలకు సమానార్థకములను రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) కట్టె (2) కాలుష్యము

(ఋ) మోటరు వాహనాల కాలుష్యంపై విద్యార్థి తన సొంత అభిప్రాయాన్ని రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

## విభాగము III : ఉపవాచకం

Q.3 (అ) ఇచ్చిన అల్లిక (వెబ్)ను పూర్తి చేయవలెను. 4 x ½ = 2 మార్కులు

సావిత్రీబాయికి గల గుణాలు:

(1) పోరాడేతత్వం (2) గాంభీర్యం

(3) ధైర్యం (4) వీరత్వం

(ఇ) "పువ్వు పుట్టగానే మరిమళిస్తుంది" అన్న విషయం సావిత్రీబాయికి ఎలా వర్తిస్తుందో విద్యార్థి తన అభిప్రాయాన్ని రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

## విభాగము IV : వ్యాకరణం

Q.4 (అ) ఇచ్చిన వాక్యములలో <u>రెండు</u> ఏ వాక్యరకములకు చెందినవో గుర్తించి రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(1) ప్రశ్నార్థకము (2) ఆశ్చర్యార్థకము

(3) నిశ్చయార్థకము

(ఇ) ఇచ్చిన వాక్యంలో గుర్తించిన పదాలు ఏ భాషాభాగములకు చెందినవో రాయవలెను (రెండింటికి) 2 x 1 = 2 మార్కులు

(1) పెద్దపెద్ద – విశేషణము (2) నేను – సర్వనామము

(3) విన్నాను – క్రియ

(ఉ) ఇచ్చిన వాటిలో <u>రెండు</u> వాక్యములు ఏ కాలమునకు చెందినవో గుర్తించి రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(1) భవిష్యత్ కాలము (2) భూతకాలము

(3) వర్తమానకాలము

(ఋ) ఇచ్చిన పదాలలో <u>రెండింటిని</u> విడదీసి, సంధి పేర్లు రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(1) అమర + ఈశ్వరుడు = గుణసంధి (2) ఆ + చోట = త్రికసంధి

(3) అతి + ఆశ = యణాదేశ సంధి

(ఎ) ఇచ్చిన పదాలలో <u>రెండింటికి</u> విగ్రహ వాక్యాలు రాసి, సమాసముల పేర్లు రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) క్రోధము అనెడి అనలము – రూపక సమాసము

(2) మధురమైన గానము – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము

(3) వేప అను పేరు గల చెట్టు – సంభావన పూర్వపద కర్మధారయ సమాసము

## విభాగము V: లేఖన నైపుణ్యాలు

Q.5 (అ) ఇవ్వబడిన ప్రధానాంశము ఆధారంగా లేఖ రాయవలెను: 1 x 5 = 5 మార్కులు

(1) 10వ తరగతి పుస్తకములు కొనుటకు 1000 రూ॥లు డబ్బు పంపవలసినదిగా తండ్రికి లేఖ రాయవలెను.

(లేదా)

(2) 10వ తరగతి పాఠ్య పుస్తకములు వి.పి.పి. ద్వారా పంపవలసినదిగా నవనీత్ బుక్ డిపో, బర్డీ మెయిన్ రోడ్, నాగపూర్ వారికి లేఖ రాయవలెను.

2 చిరునామాలకు – 2 మార్కులు
ప్రారంభమునకు – 1 మార్కు
విషయమునకు – 1 మార్కు
ముగింపునకు – 1 మార్కు
మొత్తం – 5 మార్కులు

(ఇ) ఇవ్వబడిన అంశాల ఆధారంగా కథను రాసి, నీతిని తెలుపవలెను: 1 x 5 = 5 మార్కులు

కథకు – 4 మార్కులు
నీతికి – 1 మార్కు
మొత్తం – 5 మార్కులు

(ఋ) ఇచ్చిన గద్యమును చదివి, 5 ప్రశ్నలు తయారు చేయవలెను (ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక్క మార్కు కేటాయించబడును) 1 x 5 = 5 మార్కులు

Q.6 కింది వాటికి సూచనానుసారం రాయవలెను:

(అ) ఇచ్చిన రెండు సామెతలలో ఒక దానిని 80–100 పదములలో వివరించి రాయవలెను. 1 x 5 = 5 మార్కులు

(ఇ) ఇచ్చిన అంశాల ఆధారంగా 80–100 పదములలో వ్యాసం రాయవలెను. 1 x 5 = 5 మార్కులు

(ఉ) ఇచ్చిన గద్యమును చదివి, దాని సారాంశమును మూడవ వంతుకు కుదించి రాయవలెను. 1 x 5 = 5 మార్కులు